ఉసిరిక చెట్టు కింద ఉయ్యాలో - పసరిక పాము ఉయ్యాలో

ఆ పాము నన్ను చూచి ఉయ్యాలో - పద ఎత్తింది ఉయ్యాలో

పొడగా ఎత్తకు నాగా ఉయ్యాలో - పగరాలునే కాను ఉయ్యాలో

ఆ పాము నన్ను చూచి ఉయ్యాలో - గుండ్లు తిప్పింది ఉయ్యాలో

గుండ్లు తిప్పకు నాగా ఉయ్యాలో - గొడ్రాలుని కాను ఉయ్యాలో

ఆ పాము నన్ను చూచి ఉయ్యాలో - నడుము తిప్పింది ఉయ్యాలో

నడుము తిప్పకు నాగా ఉయ్యాలో - నడిపి చెల్లెలిని ఉయ్యాలో

ఆ పాము నన్ను చూచి ఉయ్యాలో - తోక తిప్పింది ఉయ్యాలో

తోక తిప్పకు నాగా ఉయ్యాలో - తోటి చెల్లెలిని ఉయ్యాలో

Sakalam.org